ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 22-12-2025 పేజీలు : 09


## ప్రభుత్వ భూము లో వేసుకున్న గుడిసెలకు
# నిప్పంటించిన దుండగులు



5

# ఓటరు కిక్కు అదిరింది..



వరంగల్ : పంచాయతీ ఎన్నికల ఊపుతో పల్లెలు గమ్మత్తుగా ఊగిపోయాయి. షెడ్యూల్ వచ్చి మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మందు, విందు దావతులతో జోష్‌గా పల్లెలు మునిగిపోయాయి. ఎన్నికలు ముగిసిన గెలిచిన ఉత్సాహంలో కొందరు, ఓడిన బాధలో మరికొందరు ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని పెంచుతున్నారు. జిల్లాలో మద్యం దుకాణాలకు టెండర్లు జరగగా వ్యాపారులు సిండికేట్‌గా మారి దక్కించుకున్నారు. మద్యం దుకాణాలు రాని వ్యాపారులు గుడ్‌విల్ కింద రూ కోటి వరకు చెల్లించి దుకాణాలు సొంతం చేసుకున్నారు. డిసెంబర్ 1న మొదలైన కొత్త దుకాణాల వ్యాపారులకు పంచాయతీ ఎన్నికలు కొత్త కిక్కును ఇచ్చింది. ఇప్పుడు పరిషత్, మున్సిపల్ ఎన్నికల వైపు మద్యం వ్యాపారుల చూపు మళ్లింది. ఆశావహుల కంటే ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందా అని మద్యం వ్యాపారుల్లో ఉత్కంఠ ఏర్పడింది.జిల్లాలో పంచాయతీ పదవుల ఆశ అభ్యర్థులను అప్పుల్లో ముంచింది. ఎన్నికల ముగియడంతోనే వచ్చిన ఓట్లు, పోయిన డబ్బులపైన అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. చివరి క్షణంలో పదవిని దక్కించుకోవాలని తపనతో భారీగా ఖర్చులు చేశారు. జిల్లాలో ఎన్నికల ఖర్చు రూ 450 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు.



## ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును
# తొలగింపు అప్రజాస్వామికం

- లౌకిక దేశంలో మోడీ - అమిత్ షా పప్పులు ఉడుకవు...
- ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా బిజెపి ప్రభుత్వం నిర్ణయం
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్

వర్ధన్నపేట డిసెంబర్ 21, ప్రజా జ్యోతి : జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి 'వికసిత్ భారత్ జి.రామ్.జి' పేరుతో కొత్త పథకాన్ని తీసుకు వస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదివారం వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ జాతీయ రహదారి పై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైఠాయించి మోడీ డౌన్ డౌన్ అంటూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...

మిగతా 3లో...

## మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్
# విద్యార్థులకు సన్మానం



7

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కి సన్మానం



**వర్ధన్నపేట, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఎండి అయూబ్ కి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ %ఒ% తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీ రాంజీ రామ్ అనే పేరు నమోదు చేసి దేశంలోనీ బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిరసన, ధర్నా కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. వర్ధన్నపేట నియోజక వర్గం కేంద్రములో అంబేద్కర్ స్టార్చ్ వద్ద ఎమ్మెల్యే నాగరాజు అధ్వర్యంలో 563 జాతీయా రహదారి పై పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము సందర్భంగా నియోజక వర్గంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుఅయూబ్ మాట్లాడుతూ 2005 సంవత్సరాల క్రితం దేశం గర్వించే విధంగా దేశములోని పేద, బడుగు,బలహీన ,నిమ్న వర్గాల ప్రజల సంక్షేమము దృష్టిలో ఉంచుకొని అలనాడు కరువు దృష్టి యా ప్రధాని మన్మోహన్,చైర్ పర్సన్ సోనియా గాంధీ అధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయా ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని రావడం జరిగింది. దేశములో జరుగుతున్న దోపిడీని ఓ పక్క హర కడుతూ ,పేద బడుగు వర్గాల 120 రోజులు పని కల్పించి దేశములోని ప్రజానికానికి అండా గా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ ప్రపంచ దేశాలు, మరియు ఐక్యరాజ్య సమితి కూడా ప్రశంసించడం జరిగింది. ఈ 20 సంవత్సరాల తర్వాత గాంధీ కుటుంబం పై ఒక కుట్ర పూరితంగా ఆర్.ఎస్.ఎస్ భావజాలం తో వీబీ రాంజీ రామ్ పథకం పేరుగా నామా కరణం చేసి బీజేపీ కుటిల బుద్ధిని చాటుకుంది బీజేపీ మోదీ సర్కార్ ఈ దేశములు గాంధీ కుటుంబం పై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన దేశములోని పేద, బడుగు బలహీన నిమ్న వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటారు. పేదల సంక్షేమం విస్మరించి నిత్యం గుళ్ళు గోపురాలు కులాల కుంపట్లు మతాల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుచున్నది. బీజేపీ . ఈ కార్యక్రమములో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటో తో శ్రీనివాస్, ఐనవోలు మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, పోషాల వెంకన్నగౌడ్,మార్నేని వెంకటేశ్వరరావు,గుజ్జ రవీందర్ రెడ్డి,ఎండి చోటే,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి భానుప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి, మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,మార్కెట్ కమిటీ సభ్యులు కర్ర మాలతి రెడ్డి,టెంపుల్ డైరక్టర్ భీమా నాయక్, మార్కెట్ కమిటీ సభ్యులు ఎండి మహమ్మద్, పర్వతగిరి మహిళా మండల అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్,కొత్తపల్లి సర్పంచ్ కన్నా న్న,చెన్నారం సర్పంచ్ సింధం లక్ష్మీనారాయణ,ఔతపురం సర్పంచ్ దశరథం, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, రామోజీ కుమ్మరి గూడెం సర్పంచ్ భూక్యా సుశీల శంకర్,మండల నాయకులు కొండేటి బాలక ృష?,లింగం రజిత రెడ్డి,మహేంద్రక్క,పాక సుజాత, కత్రీ యాల ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, ల్యాబర్తి ఉప సర్పంచ్ సంకినేని గంగా రాజు, ఎండి రషీద్,ఎలికట్టే చిన్న రాజు,సుల్తాన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ రాష్ట్రఅధ్యక్షుడు
# వట్టం ఉపేందర్‌కు ఆక్సిడెంట్

- కుడికాలు విరిగినట్లు తెలిపిన డాక్టర్లు
- గూడూరు - నర్సంపేట జాతీయ రహదారిపై జరిగిన సంఘటన
- గార్డియన్ ఆస్పత్రిలో పరామర్శించిన మాదిగ దండోరా

జాతీయ నాయకుడు దళితరత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు నియోజకవర్గానికి చెందిన తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కు ఆక్సిడెంట్ కు గురయ్యారు. కాగా అతన్ని వరంగల్ గార్డియన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదవ శాత్తు కుడికాలు విరిగిపోయి శస్త్రచికిత్సకై గార్డియన్ ఆస్పత్రిలో అడ్మిట్ అయి ఉన్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ను ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మహజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష? మాదిగ ఆదేశాలమేరకు మాదిగ దండోరా జాతీయ నాయకుడు దళితరత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ..మేడారం జాతరలో ఆదివాసీల అస్తిత్వం కోయ జాతర అయినటువంటి సమ్మేళనం ద్వారా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు ఆదివాసుల సమస్యలపై న్యాయమైన డిమాండ్ల సాధనలో డిమాండ్స్ పంపే క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ఆక్సిడెంట్ కు గురికావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష?,ఆదివాసీ తుడుం దెబ్బ ములుగు జిల్లా కార్యదర్శి వట్టం సురేష్, తుడుందెబ్బ జాతీయ నాయకుడు వాసం రామకృష?, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రజలు తరలిరావాలి

**- సర్పంచ్ జాటోత్ గణేష్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లిలో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జాటోత్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా జాటోత్ గణేష్ మాట్లాడుతూ..మాకు ఓట్లేసి ఆశీర్వదించి ఆదిక్యతను ఇచ్చిన గ్రామప్రజలంతా సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించ వలసిందిగా కోరారు. వారి అమూల్యమైన ఆశీర్వచనాలే మాకు కొండంత అండగా నిలుస్తూ ఐదేళ్ళ అభివృద్ధికి బాటలు వేయడానికి తోడ్పడతాయని ఆకాంక్షిస్తూ ఉన్నామని మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కోరింది.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అజంతా యూత్ అసోసియేషన్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 21:** గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామంలో గుండె పోటుతో మృతి చెందిన బూడిది స్వామి కుటుంబాన్ని పరామర్శించి అజంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంటుంబానికి 50 కిలోల బియ్యం అందచేసి కుంటుంబానికి మనోధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మిట్టపెల్లి అరవింద్, కోశాధికారి కుక్కమూడి నవీన్, మిట్టపెల్లిఅశోక్,మట్టెవాడహరీష్,కుక్కమూడిఅశోక్,కన్నూరిరంజిత్,స్వామి,నరేష్,ప్రశాంత్,సధాకర్, మహేష్,సాయి, గణేష్, సుల్తాన్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఇంటింటికి తిరుగుతూ వినూత్న ఆహ్వానం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 21:** గణపురం మండల కేంద్రంలో సోమవారం జరగబోయే గణపురం మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావలసిందిగా తెలుపుతు గణపురం గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ వినూత్నం గా ఆహ్వానిస్తున్న నూతన సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్. సర్పంచ్ స్వయంగా వచ్చి ఆహ్వానీచడడంతో ప్రజల హర్షము వ్యక్తము చేస్తున్నారు ఈకార్యక్రమంలో రేపాక రాజేందర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు మామిండ్ల మల్లికార్జున్ ఓరుగంటి కృష? శనిగరపు రాజేందర్ మల్లిక్ పున్నం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



**వాజేడు, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి):**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాజేడు మండలం, చింతూరు గ్రామంలో వైయస్ జగన్ అభిమానులు కేక్ కట్ చేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకొని, జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... తండ్రి ఆశయాలు ముందుకు తీసుకువెళ్లేందుకే జగన్మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు 5సంవత్సరాలు కాలంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి మేలు చేకూర్చారని కొనియాడారు. జగన్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిలక శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, కాగితాల దుర్గారెడ్డి, మోహన్ రెడ్డి, జీరి రేవంత్ రెడ్డి, అనంతరెడ్డి, తోట మల్లయ్య, కన్నెబోయిన సమ్మయ్య, విగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిలక శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, కాగితాల దుర్గారెడ్డి, మోహన్ రెడ్డి, జీరి

## గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరిత**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోరాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన సంక్షేమ శాఖల విద్యాలయాల్లో ఐదు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశం కోసం, ఉమ్మడి ప్రవేశ పరీక్షకు విద్యార్థుల దరఖాస్తు చేసుకోవాలని రాయపర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సరిత కోరారు. వచ్చే ఏడాది జనవరి 21 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి అదే ఏడాది ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత భోజన వసతితో వివిధ సంక్షేమ గురుకులాలు విద్యనందిస్తాయని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాటికాయల కుమార్ సతీమణి తాటికాయల సత్తెమ్మ అనారోగ్యంతో ఇటీవల మ ృతి చెందగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం అదే గ్రామానికి చెందిన ఇటికల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగింపు అప్రజా స్వామీకం

**లౌకిక దేశంలో మోడీ - అమిత్ షా పప్పులు ఉడుకవు...**

**ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా బిజెపి ప్రభుత్వం నిర?యం..**

**రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుంది..**

**పథకాల పేర్లు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వాల మీద భారాన్ని మోపే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం..**

**కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం..**

**కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్**




**వర్ధన్నపేట డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :**
జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి 'వికసిత్ భారత్ జి.రామ్.జి' పేరుతో కొత్త పథకాన్ని తీసుకు వస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదివారం వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ జాతీయ రహదారి పై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైఠాయించి మోడీ డౌన్ డౌన్ అంటూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,బీజేపీ నేతలు అధికారం ఉంది కదా అని దుర్మార్గమైన నిర?యం తీసుకుందని ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర?యాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టడుగు పేద ప్రజలకు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆరోపించారు. సోనియా, రాహుల్ మీద కోపంతో ఇలాంటి నిర?యాలు తీసుకోవడం సరికాదని ఆక్షేపించారు. పార్లమెంట్లో ఈ చట్టం వెనక్కి తీసుకొనేంత వరకూ పల్లెలు ఏకం కావాలని పిలుపునిచ్చారు.గాంధీ కుటుంబం పేరు వింటేనే బిజెపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు గాడ్సేను పూజించేవారు కావడం వల్ల గాంధీ పేరుని తొలగించాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు అప్పటి ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ తో చర్చించి జాతీయ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిన సోనియా గాంధీ. నేడు ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం అప్రజా స్వామికమనీ స్పష్టం చేశారు మహాత్మా గాంధీ పేరు ప్రజల హ ృదయాల నుంచి ఎవరు చెప్పలేరన్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి తరలిపోయిందని మన మమస్మృతి అమలు చేయాలని పన్నాగం చేస్తుందని ఆరోపించారు గాంధీ నెహ్రూ వారి సత్యాన్ని మరిపించాలనే ప్రయత్నాలు ఫలించామన్నారు లౌకిక దేశంలో మోడీ అమిత్యాల పప్పులు స్పష్టం చేశారు కులం మతం పేరుతో రాజకీయాలు చేసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీని ప్రధాని కావడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ ఉపాధి కల్పన పేరును మారుస్తూ, ఖర్చుల భారం 60 శాతం కేంద్రం %--% 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపే విధంగా కొత్త కొత్త చట్టాలను తీసుకువస్తున్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఈ సందరరేగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ,కేంద్రం తీసుకున్న తాజా నిర?యం ప్రతి భారతీయుణి? గౌరవాన్ని దెబ్బతినేలా ఉందన్నారు కరువు కాటకాలు ఆర్థిక నష్టాలు సమయంలో అట్టడుగు పేదలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు కోట్లాది పేద కుటుంబాలకు ఉపాధి గౌరవాన్ని కల్పించిన ఈ గొప్ప పథకాన్ని నేడు బిజెపి ప్రభుత్వం నిర్వేర్యం చేస్తుందని విమర్శించారు సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఉన్న కక్షతోనే కేంద్రం ఇలాంటి నిర?యాలు తీసుకువస్తుందని ఆరోపించారు ఇది ప్రజాస్వామ్యానికి సామాజిక న్యాయానికి విరుద్ధమని స్పష్టం చేశారు పార్లమెంట్లో ఈ చట్టాన్ని పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు గ్రామాలు ప్రజలు ఏకం కావాలని ఎమ్మెల్యే నాగరాజు గారు పిలుపునిచ్చారు అందరూ ఒకదాటిపైకి వచ్చి ఈ అన్యాయ నిర?యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి కల్పన పేరును మారుస్తూ, ఖర్చుల భారం 60 శాతం కేంద్రం %--% 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపే విధంగా కొత్త కొత్త చట్టాలను తీసుకువస్తున్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ములుగు జిల్లాలో ఘనంగా జిపి పాలక వర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు సోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరుగుతుంది. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ములుగు,వెంకటాపూర్,గోవింద రావుపేట,మల్లంపల్లి,తాడ్వాయి, ఏటూరునాగారం,కన్నాయిగూడెం,వాజేడు, వెంకటాపురం,మంగపేట తో 10 మండలాలు ఉండగా అందులో ఒక మంగపేట మండలంలో ఎన్నికలు జరగలేదు. నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు పదవీ ప్రమాణం చేయనున్నాయి. ములుగు జిల్లాలో 146 మంది సర్పంచ్/ఉప సర్పంచ్,1290 మంది వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు.ఇందుకోసం ప్రభుత్వం గ్రామాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించింది. అధికారం చేపట్టేందుకు ప్రజా ప్రతినిధులు ఆసక్తితో ఉన్నారు.ఆ వెంటనే ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి ఊరి సమగ్రాభివ ృద్ధికి యంత్రాంగం ప్రణాళిక రూపొందిస్తోంది.మొదటి విడత డిసెంబర్ 11న తాడ్వాయి, ఏటూరునాగారం గోవిందరావుపేట మండలాలలో ఎన్నికల పోలింగ్ జరిగింది. రెండవ విడత ములుగు, వెంకటాపూర్,మల్లంపల్లి మండలాలలో డిసెంబర్ 14న పోలింగ్ జరిగింది.మూడవ విడత డిసెంబర్ 17న వాజేడు,కన్నాయి గూడెం, వెంకటాపురం మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరిగి ఎన్నికైన సర్పంచులకు,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకు ఎన్నికల అధికారులు ఎన్నిక పత్రాలు అందించడం జరిగింది.కాగా తొలుత రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 20న నూతన పంచాయతీ పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయాలని నిర?యించగా అది శనివారం కావడంతో సోమవారం డిసెంబర్ 22న పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయాలని నిర?యించింది.అందులో భాగంగా సోమవారం ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న 9 మండలాల్లోని ప్రతి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేయనున్నారు.కాగా నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు చేసుకొని ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నహాలు చేసుకున్నారు.ఆయా గ్రామ పంచాయతీల వారీగా గెలుపొందిన సర్పంచ్ వార్డు మెంబర్లకు ఓట్లేసిఆశీర్వదించి భారీఆదిక్యతను ఇచ్చిన గ్రామ ప్రజల సమక్షంలో సోమవారం ఉదయం 11 గంటలకు అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## మాజీ సర్పంచ్ బద్దం రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలో ఆదివారంమాజీ సర్పంచ్, బద్దం రంగా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస



రెడ్డి. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచులను ఘనంగా సన్మానించిన

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బండెలబాలరాజ్ దొడ్డిలో ఆదివారం బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రజలు తరలి రావాలి

**సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** నేడు రాయపర్తి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించడం జరుగుతున్నందున మాకు ఓట్లేసి ఆశీర్వదించి భారీ ఆదిక్యతను ఇచ్చిన గ్రామ ప్రజలు అందరూ ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి



మమ్మల్ని ఆశీర్వదించ వలసిందిగా మనవి చేస్తున్నాం.

మీ అమూల్యమైన ఆశీర్వచనాలే మాకు కొండంత అండగా నిలుస్తూ ఐదు సంవత్సరాల అభివ ృద్ధికి బాటలు వేయడానికి తోడ్పడతాయని ఆకాంక్షిస్తూ ఉన్నాం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం .

# నేడే సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**- ముస్తాబైన గ్రామపంచాయతీలు**

**- అనేక సవాళ్ల మధ్య సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం**

**- గ్రామ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు..**

**- నూతన సర్పంచ్ లకు స్వాగతం పలుకుతున్న గ్రామాలలోని సమస్యలు..**




**పర్వతగిరి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ఆయా గ్రామపంచాయతీలు ముస్తాబైనవి. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ భవనాలకు రంగులు అద్దండమే కాకుండా మైనర్ రిపేర్, నూతన ఫర్నిచర్ను ఇటీవలే ఎన్నికైన సర్పంచ్ లు సమకూరుస్తున్నారు. 22 సోమవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ప్రమాణ స్వీకారం, తొలి గ్రామపంచాయతీ సమావేశంనిర్వహించాలని ప్రభుత్వం నిర?యించిన విషయం తెలిసిందే. **అనేక సవాళ్ల మధ్య సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం...**గత 22 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివ ృద్ధి కుంటు పడిపోయింది. ఎక్కడికక్కడ సమస్యలన్నీ తీష్ట వేశాయి. పల్లెల్లో, తండాల్లో అనేక సమస్యలు పేరుకపోవడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఎంతో ఆర్థిక భాగంతో 22 నెలలుగా పంచాయతీ పాలనను నెట్టుకొచ్చిన పంచాయతీ కార్యదర్శులకు అప్పులు చేసి ఆర్థిక భారంతో సతమతమవుతున్న వారికి పాత బిల్లులు చెల్లిస్తారా.. అని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. **ఎన్నికైన సర్పంచ్ ల పై భారీ ఆశలు...:**నూతనంగా ఎన్నికైన సర్పంచులపై గ్రామాల ప్రజలంతా భారీ ఆశలు పెట్టుకున్నారు. నూతన వరవడితో గ్రామాల అభివ ృద్దే లక్ష్యంగా పనిచేస్తారని గెలిపించిన సర్పంచులు గ్రామ స్వరాజ్య సాధనకై వారేం చేస్తారో గ్రామాల ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నూతన పాలకమండలి పనిచేయాలని ప్రజలందరూ ఆశిస్తున్నారు.

## నేటి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

**చిట్యాల(ప్రజాజ్యోతి) డిసెంబర్ 21,** గ్రామపంచాయతీ పాలకమండలి





ప్రమాణ స్వీకారణ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ హాజరు కావాలని సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన తౌటం లక్ష్మి కోరారు. నేడు ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా ప్రమాణస్వీకారం అలాగే గ్రామ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫోన్లో అభినందనలు తెలియజేసిన

**మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**ఇటీవలే జరిగిన గ్రామ



పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక, మెజారిటీ సర్పంచ్ స్థానాలు పొందిన సందర్బంగా మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ , కే టీ ఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం ఫోన్ చేసి అభినందనలు తెలపడం జరిగిందని దయాకర్ రావు తెలిపారు.

## వార్డు మెంబర్ కామారపు సునీల్ కు సన్మానం



**పాలకుర్తి డిసెంబర్ 21/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ 6 వ వార్డు సభ్యులు గా (పద్మశాలి) కామారపు సునీల్ అధిక మెజార్టీతో గెలుపొందిన సందరరేగా ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెనుగొండ రమేష్, రాష్ట్ర విద్యార్ధి సంఘ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, పోపా జనగాం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పట్టణ సలహాదారు లు కాటబత్తిని రమేష్, పట్టణ కార్యదర్శి చిలూకమారి సోమేశ్వర్,గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు,ల్యాబ్ వెంకన్న, చిలుకమారి ఉప్పలయ్య, ఈగ శ్రీను లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మోత్కూరి రవి

**మహాముత్తారం,డిసెంబర్ 21.** ప్రజాజ్యోతి:పద్మశాలి సంఘం మండల



అధ్యక్షులుగా మోత్కూరి రవిని నియమిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలగొండ రాజేంద్రప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాలలో పద్మశాలి సంఘం కమిటీలను నియమించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈసందరరేగా రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి

**- పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కేంద్రం కుట్ర- భూపాలపల్లి లో గాంధీ విగ్రహం ఎదుట నిరసన**

**- ధర్నాలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, డిసెంబర్ 21.** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, పథకాల నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూరునగర్ లోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాకు, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోందన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ పేరును తొలగించి ఆయన ప్రతిష్టను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిర?యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ నిరసన ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# నిబంధనలు పాటించని ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం డిమాండ్**



**వెంకటాపురం డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ..మండలంలోఒంటిచింతల,అబ్బాయిగూడెం,వీరభద్రవరం గ్రామాల గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీలు మంజూరైనాయి రేసింగ్ కాంట్రాక్టర్లు పీసా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్నారని అన్నారు.గిరిజన సొసైటీ ఇసుక క్వారీల్లో నిబంధనలు పాటించకుండా భారీ యంత్రాలను పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుకను పట్టపగలే రోడ్డు మీదకి డంపింగ్ చేస్తున్నారని తెలిపారు.ఈ విధంగా చేయడం వలన స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని,గిరిజన సహకార సొసైటీ సంఘాలు ఏర్పాటు చేసి ఉపయోగం లేదని ఆయన అన్నారు.ఇసుక క్వారీల్లో నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలు జరుగుతున్న సంబంధిత టిఎస్ఎండిసి పిఓ కానీ,రెవెన్యూ అధికారులు కానీ స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.టిఎస్ఎండిసి పి ఓ అండదండలతోటే రేసింగ్ కాంట్రాక్టర్లు రెచ్చిపోతున్నారని విమర్శించారు.సంబంధిత క్వారీలపై విచారణ జరిపి నిబంధనలు పాటించని ఇసుక క్వారీలను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఉండం రామచంద్ర ప్రసాద్,పూనెం పవన్ కుమార్,తెల్లం చంద్,చింత ప్రశాంత్,మడకం మహేష్,తాటి శ్రీనాథ్,పాయం గోవర్ధన్,వాసం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూము లో వేసుకున్న గుడిసెలకు నిప్పంటించిన దుండగులు




**. నర్సంపేట డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):** నర్సంపేట దళిత బహుజన రాజ్యాధికారపోరాటం ( డిబిఆర్పి) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2021 నుండి.ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 11 1 గుడిసెలు వేసుకొని జీవిస్తున్న.ఎన్టీఆర్ గుడిసే వాసులు అనేకసార్లు దరఖాస్తులు చేస్తూప్రభుత్వ అధికారులైన ఎమ్మార్వో ఆర్డీవోలతో సర్వేలు చేయిస్తూ పోరాడుతున్న సంగతి అందరికీ తెలిసిందే.ఇటీవల నవంబర్ 26న ప్రత్యక్షంగా ఎమ్మార్వో సర్వే 11 1 ప్రభుత్వభూమిని గుడిసెలు వేసుకున్న భూమిని సర్వే చేయడం కూడా జరిగింది.ఇట్టి.భూమిపై రియల్ ఎస్టేట్ భూ కబ్జాదారులు అక్రమంగా బెదిరింపులకు పాల్పడుతూ భూమిని ఆక్రమించాలని ప్రతిసారి దాడులకు పాల్పడుతున్నా సంగతి కూడా తెలిసిందే. దళిత బహుజన రాజ్యాధికార పోరాట సంఘం నాయకుడు ఇమ్మడి బాబు పై హత్య ప్రయత్నం లో భాగంగా. వేల్పుల కన్నయ్య తన భార్య మినిషా కొంతమంది గుండాలు.ఒక పథకం ప్రకారము ఉద్దేశపూర్వకంగానే గుడిసెలకు నిప్పంటించడం జరిగింది.వేల్పుల కన్నయ్య తన భార్య మినిషాను గుడిసేవాసులు అడ్డుకోగాకత్తులు కొడవళ్ళు లాంటి మారునాయుధాలు పట్టుకొని మాపై దాడికి పాల్పడుతూ.ఇమ్మడి బాబును కచ్చితంగాచంపుతామని హెచ్చరిస్తూ. నానా బూతులు తిడుతూ హంగామా చేసినారు.వెంటనే గుడిసే వాసులు ఫైరింజన్ ఆఫీస్ కి ఫోన్ చేయగా ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి నిప్పుతోతగలబడుతున్న గుడిసెలపై నీళ్ల కొట్టి చల్లార్చడం జరిగింది..ఉద్దేశపూర్వకంగా గుడిసెలు తగలబెట్టిన వేల్పుల కన్నయ్య తన భార్య మనీషా తో పాటు మరికొందరి గుండాలపై చట్టం ప్రకారము చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాంమా నాయకుడు ఇమ్మడి బాబు పై జరిగిన హత్య ప్రయత్నంలో భాగంగా గుడిసెలకు నిప్పంటించిన దుండగులను ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించాలివేల్పుల కన్నయ్య తన భార్య మినిషా తదితర గుండాల దౌర్జన్యాలను ఖండిస్తున్నాం సర్వే నెంబర్ 111 లో ఎన్టీఆర్ నగరంలో వేసుకున్న గుడిసెలను కాపాడుకుందామని వేడు కుంటున్నాం ఈ సమావేశంలో దళిత బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు ఎండి రజియా వరంగల్ జిల్లా డిబిఆర్పి కన్వీనర్ ఎండి జాకీర్ హుస్సేన్ నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ గనిపాక అశోక్ ఎండి నవాజ్ ఎండి మోయిద్దిన్ హైమత్ సామంతుల మౌనిక రెడ్డబోయిన రూపం మంద కమలమ్మ ధారావత్ బిక్ మానస చిరుమర్తి హరీష్ చట్టబోయిన చందు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి కి ఘన సన్మానం

**సీనియర్ సిటిజన్ల సంఘం**

**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని సీనియర్ సిటిజనుల కమిటీ మరియు మండల పెన్షన్ దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం .డి ఉస్మాన్ ఖాన్ మరియు రావుల భాస్కరరావు ల ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన ఇండిపెండెంట్ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ని ఆదివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజనులు మాట్లాడుతూ గ్రామంలోపేరుకు పోయినటువంటి అనేక రకాలైన సమస్యలను సత్వరమే ప్రజాస్వామ్యబద్ధంగా ధర్మబద్ధంగా పరిష్కరించాలని విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అనేక రకాలైన సామాజిక సమస్యలను పరిష్కరించే దిశలో సీనియర్ సిటిజెన్ల కమిటీ మరియు మండల పెన్షన్ సంఘం పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు గౌరవ సలహాదారు ఉప్పు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**-బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**



**సంగెం(గీసుగొండ),డిసెంబర్21(ప్రజాజ్యోతి):** 15డివిజన్ పోతరాజుపల్లిలో దొమ్మటి కొమురయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే..కాగా ఆదివారం రోజున డాక్టర్ కాళిప్రసాద్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో 15డివిజన్ అధ్యక్షులు ల్యాదెళ్ల ప్రభాకర్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బిల్లా రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు కుర్నల్,రాజకుమార్,గ్రామ శివకుమార్,శక్తి కేంద్ర ఇంచార్జ్ పిల్లల రవీందర్ గౌడ్,యూత్ అధ్యక్షులు కందుల రవివర్మ,భూత్ అధ్యక్షులు అన్వేష్,జల్ల నాగరాజు,మంద పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ఎస్సీ విభాగానికి చెందిన సర్పంచ్ లకు శాలువాలతో సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 21:** గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్ల స్వామి ఆధ్వర్యంలో అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎల్కపల్లి రమేష్ గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ కర్కపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మి సాంబయ్య బుర్రకాయల గూడెం ఉపసర్పంచ్ భోగం రమ సాయిలు సీతారాంపురం ఉప సర్పంచ్ ఇనుముల మమత బిసి కమ్యూనిటీకి చెందిన మొగిలి శంకర్ లక్ష్మారెడ్డి పల్లి ఉప సర్పంచ్ గార్లకు శాలువా కప్పి సత్కరించిన మండల ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు ఎస్సీ సెల్ మండల నాయకులు దూడపాక దుర్గయ్య దుడబాక అఖిల్ ఎస్సీ సెల్ అప్పయ్యపల్లి



గ్రామ కమిటీ అధ్యక్షులు శనిగరపు భద్రయ్య వార్డు మెంబర్స్ తిక్క సంపత్ దూడపాక పున్నం ఆర్మూల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కబేలాలకు అక్రమంగా మూగజీవాల తరలింపు

### అక్రమ పశువుల రవాణాలో అధికారుల పాత్ర

**ఏటూర్ నాగారం డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** మూగ జీవుల అక్రమ పశువుల రవాణాలో అధికారుల పాత్ర ? ఉండటంతోనే అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా యదేచ్చగా మూగ జీవుల ను కబేలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లుఆరోపణలు వెలువెత్తుతున్నాయి గత మూడు సంవత్సరాలుగా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వారంలో నాలుగు రోజులు రోజుకు 7 నుంచి 8 బోలోరో దోస్త్ వాహనాల ద్వారా అర్ధరాత్రి నుంచి తెల్లవారు వరకు వెంకటాపురం ఎటుర్ నాగారం లేదా వెంకటాపురం తుపాకులగూడెం లేదా వెంకటాపురం టూ రామన్నగూడెం టూ కోమటిపల్లి టూ కాటాపురం టూ తాడువాయి మీదుగా అక్రమ పశువుల రవాణా ఇదొచ్చిగా చేస్తున్నప్పటికీ అధికారులకు అన్ని తెలిసిన గోవుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.. ఆ వ్యక్తి ఆఫ్ ద రికార్డులో ప్రతి పోలీస్ స్టేషన్లో కూడా నేను మాట్లాడుకున్నానని చెప్తున్నాడు? అంటూ బహిర్గతంగా వాపోతున్నట్లు చర్చ జరుగుతుంది. రిపోర్టర్లు లేదా ఇతరులు సమాచారం ఇచ్చి తేనె అధికారులు ఆ వాహనాలను పట్టుకుంటున్నారు పట్టుకున్న తర్వాత కూడా తదితర ఫార్మాలిటీస్ కోసం ఆ వ్యక్తే మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లుగా తెలుస్తుంది.అక్రమ పశు రవాణా చేసే వారు కూడా రిపోర్టర్లు లేదా బయట వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో అధికారులు పట్టుకోవడంతో భారీగా నష్టపోతున్నామని ఎందుకంటే వారంతా కూడా కంటైనర్ లారీలు లారీలు డీసీఎంల ద్వారా పశు రవాణా చేసేవారు వారు ప్రస్తుతం బంద్ చేయడం జరిగింది ఇదే అదునుగా భావించి రామన్నగూడెం కీ చెందిన ఆ వ్యక్తి ప్రతి వారానికి 25 నుంచి 30 బోలోరో లారీలతో, అశోక్ లేలాండ్



దోస్త్ వాహనాలతో అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు అక్రమ దందా చేస్తున్న తనపై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఈ అక్రమ దందాకి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఎందుకు ఆ వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవట్లేదు దీంతో యాదేఛగే మూడు సంవత్సరాలుగా ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నాడు తప్పు చేస్తున్న వారిపైన చర్యలు ఉండవా అంతా కంట తుడుపు చర్యలేనా అసలు సూత్రధారి సేఫ్ .. ఒకప్పుడు సామాన్య రైతులకు సంబంధించిన వరి మిర్చి బస్తాలు తోలుకునే వ్యక్తి రోజు ప్రతి వారం 30కి పైగా వాహనాల ద్వారా అక్రమ పశు రవాణా చేస్తుంటే ఎందుకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తనపై తీసుకోవడం లేదు అనే ప్రశ్నలకు జవాబు లేదు.?. అక్రమ రవాణాను సమాచారం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్న రిపోర్టర్ల పైనే అక్రమ దందా చేసే వాళ్ళు కేసులు పెట్టే స్థాయికి వచ్చింది.?.. అక్రమ దందాను బయటికి తీసుకొచ్చావు రిపోర్టర్ల పైనే అక్రమార్కులు కేసులు నమోదు చేసే అంతవరకు వచ్చిందంటే ఇందులో ఎవరి సహకారం..? ఆ అక్రమ దందా చేసే వారికి వుంది. అంటూ బహిర్గతంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 21.** నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని ,వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని డబ్బుని సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్





అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడంజరుగుతుందనిఅవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ.నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , డి.ఎస్.పి సంపత్ రావు , అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శ్రీనివాస్, సీఐ నరేష్, ఎస్ఐ లు సాంబమూర్తి, సుధాకర్, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు .

# కొండగట్టు ఆలయ అభివృద్ధికి 35.19 కోట్ల నిధులు మంజూరు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**నర్సంపేట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పవన్ కళ్యాణ్ చొరవతో




తెలంగాణ ప్రసిద్ధ కొండగట్టు ఆలయ అభివ ృద్ధికి టిటిడి నిధులు మంజూరు చేయడం హర్షణీయం.గత ఏడాది కొండగుట్ట పర్యటనలో భక్తులకు ఇచ్చిన మాట నిలుపుకున్న పవన్ కళ్యాణ్ 2 వేల మంది ఆంజనేయ భక్తులు దీక్ష విరమణ చేపట్టేలా మండపం,96 గదులతో సత్రం నిర్మించేందుకు 35.19 కోట్లతో నిధులు మంజూరు.తెలంగాణ ప్రజానీకం తరపున ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి టిటీడి బోర్డు పాలక మండల సభ్యులకి హ ృదయపూర్వక ధన్యవాదాలు. జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్ గత ఏడాది వారాహి దీక్షలో భాగంగా జనసేన అధినేత,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనకు ప్రత్యేక సెంటిమెంట్ గా భావించే కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన సమయంలో భక్తుల రద్దీ ద ృష్ట్యా సరైన వసతులు లేవని,దీక్ష విరమణ మండపం అవసరమని భక్తులు,ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకురావడం జరిగింది.అప్పుడు ఆయన భక్తులకి ఇచ్చిన హామీ మేరకు నేడు పవన్ కళ్యాణ్ టిటిడి బోర్డుకి సిఫార్సు చేసి పాలక మండలి సభ్యులతో చర్చించి కొండగట్టు ఆలయ అభివ ృద్ధికి 35.19 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షినీయమని జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ అన్నారు.ఈ సందరరేగా పవన్ కళ్యాణ్ కి టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులకి తెలంగాణ ప్రజానీకం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఓర్సు రాజేందర్, బొబ్బ ప ృథ్వీరాజ్,షేక్ హుస్సేన్,కొలువుల కార్తీక్,మాదారపు క ృష?,పోశాల కార్తీక్,భార్గవ్,రవి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండలంలో “హైద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాదవిలత” సుడిగాలి పర్యటన

### -వరంగల్ జిల్లాలో గెలిచిన బీజేపీ పార్టీ సర్పంచులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మాదవిలత

### -ఎల్లుగ్గర్ రంగంపేట బ్రిడ్జిని పరిశీలించిన హైద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కోంపల్లి మాదవిలత

**సంగెం,డిసెంబర్21(ప్రజాజ్యోతి):** ప్రజలకష్టసుఖాల్లోపాలుపంచుకుంటూ,ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చేయడంలో గ్రామ సర్పంచ్ పాత్ర కీలకమని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాదవిలత అన్నారు.ఆదివారం రోజున మండలంలోని ఎల్లుగర్ రంగంపేట గ్రామంలో వరంగల్ జిల్లాలో నూతనంగా భారతీయ జనతా పార్టీ తరుపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులను ఘనంగా సన్మానము చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ సమస్యల



పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి గ్రామ సర్పంచ్ అని కొనియాడారు.మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు మన గ్రామాన్ని ఆదర్శంగా నిలిపిన కార్యదక్షులని,ప్రతి ఇంటి కష్టాన్ని తన కష్టంగా భావించి,గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకున్ని బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నందుకు గ్రామ ప్రజలకు యువతకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎల్లుగర్ రంగంపేట గ్రామ బీజేపీ పార్టీ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,పంతిని బీజేపీ సర్పంచ్ కన్నయ్య,పసరగొండ బీజేపీ సర్పంచ్ కొట్టే శ్రీవాణి-రమేష్,కాట్రయాల బీజేపీ సర్పంచ్ ఎరుకల రమ్య,సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామా నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హత్యాయత్నం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## హనుమకొండ జిల్లా జంగమ సమాజం డిమాండ్



**హనుమకొండ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా లో జరిగిన విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా కోటిపల్లి నూతన సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామిపై అర్ధరాత్రి సమయంలో జరిగిన హత్యాయత్నం ఘటనకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు డిమాండ్ చేశారు. అత్యంత వెనుకబడిన జంగమ కులానికి చెందిన వ్యక్తి గ్రామ సర్పంచ్‌గా గెలిచి ప్రమాణస్వీకారం చేయకముందే ఈ విధమైన హత్యాయత్నం జరగడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా సంగయ్యపై భౌతిక దాడులు, బెదిరింపులు చేసిన వ్యక్తులే ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోటిపల్లి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులను ఆయన కోరారు. తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంగయ్యకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని కూడా జంగమ సమాజం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోవెలవాయి మఠం సురేష్, ఉపాధ్యక్షులు కేసరి వీరన్న, ప్రచార కార్యదర్శి సిద్ధాంతి మఠం సదానిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ఫోరం కమిటీ అధ్యక్షుడిగా పుల్లూరి శ్రీధర్ రావు ఏకగ్రీవ ఎన్నిక



**ఎల్కతుర్తి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని నూతన సర్పంచుల ఐక్యతకు ప్రతీకగా సర్పంచ్ ల ఫోరం కమిటీని ఏర్పాటు చేయగా ఆ కమిటీ అధ్యక్షుడిగా వీరనారాయణపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి శ్రీధర్ రావును సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన్ లో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన వహించగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎన్నికైన సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాల అభివృద్ధి సర్పంచుల మధ్య సమన్వయం ప్రభుత్వ పథకాలను ప్రజలకు సామర్థవంతంగా అందించే అంశాలపై చర్చించారు. అనంతరం సర్పంచ్ ల ఫోరం కమిటీ అధ్యక్షుడి ఎన్నికలకు వెళ్లగా మెజారిటీ సర్పంచుల సమ్మతితో పుల్లూరి శ్రీధర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనను ఈ బాధ్యతకు ఎన్నుకున్న సర్పంచులందరికీ పుల్లూరి శ్రీధర్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సర్పంచుల ఐక్యతతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతి గ్రామ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# దేశంలో కాంగ్రెస్ హయాంలోనే స్వరయుగం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే దేశంలో స్వర?యుగం కొనసాగిందని, అట్టడుగు వర్గాలకు మెరుగైన పాలన అందించామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన నిరసన సభలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, అది గ్రామీణ ప్రజలకు చట్టబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గి, స్థానికంగా ఉపాధి కల్పన జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో ఉపాధి హామీ కీలక పాత్ర పోషించిందని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఇది రక్షణ కవచంలా నిలిచిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో ఉపాధి హామీ పథకం ప్రధాన ఆధారమైందని, గ్రామాల్లో చెరువులు, కాలువలు, రహదారులు, పచ్చదనం పెంపు వంటి ఆస్తుల సృష్టి జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామ పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ సాధ్యమైందని తెలిపారు. చట్టాల పేర్లు మార్చడం రాజకీయ ప్రచారం తప్ప ప్రజలకు ఉపయోగం లేదని విమర్శించారు. గత 11 నెలలుగా ఉపాధి హామీ పథకానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పనిదినాలు తగ్గించి కూలీలకు చెల్లింపులు ఆలస్యం చేయడం ద్వారా పేదల జీవనంపై దెబ్బతీసిందన్నారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు నలిగిపోతున్నా కేంద్రం స్పందించడంలేదని, ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం లేదా బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్‌రావు, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ విద్యార్థులకు సన్మానం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి):** హనుమకొండలో ఇటీవల నిర్వహించిన 4వ 'నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్' పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు. హనుమకొండలోని జక్రియా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలు యువతలో ఆత్మరక్షణతో పాటు మానసిక బలాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, నాయకులు కుమార్ యాదవ్, పల్లపు రమేష్, నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ం

# కాంస్యం సాధించిన యశ్వంత్ కు సన్మానం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) ఆధ్వర్యంలో మహారాష్ట్ర కొల్హాపూర్‌లో నిర్వహించిన షూటింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన దాసరి విజయ్ కుమార్%--%సరస్వతి కుమారుడు దాసరి యశ్వంత్ కు ఘనంగా సన్మానం చేశారు. జనవరి నెలలో ఉత్తర్ ప్రదేశ్‌లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ గేమ్స్ షూటింగ్ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా స్వర? పతకం సాధించాలని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక హంటర్ రోడ్ లోని నేత హాస్టల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గౌరవం తీసుకురావడం అభినందనీయమని అన్నారు. యశ్వంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కన్వీనర్ బిట్ల వెంకటేశ్వర్లు, పూర?చంద్రరావు, రామా రవీందర్, చిమ్మని రాజన్ బాబు, వంగరి కోటేశ్వరరావు, కొండబత్తుల రాజేంద్రన్, కొండబత్తుల రాజమౌళి, ఉద్యోగుల సంఘం నాయకులు గుర్రపు రాజమౌళి, బొద్దు వెంకటేశ్వర్లు, గోరంట్ల అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ధర్మసాగర్, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు ఈ నెల 22వ తేదీ (సోమవారం) నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ధర్మసాగర్ పోలీసులు సూచించారు. ప్రమాణ స్వీకారోత్సవాలు, వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థల వినియోగం నిషేధమని స్పష్టం చేశారు. అలాగే ర్యాలీలు నిర్వహించి రోడ్డు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని హెచ్చరించారు. పోలీసు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ధర్మసాగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు కోరారు.




# భక్తి శ్రద్ధలతో కోతకాల పండుగ

**ధర్మసాగర్ మండలం సెయింట్ ఆంథోని చర్చ్‌లో ఘనంగా వేడుకలు**

**ధర్మసాగర్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని సెయింట్ ఆంథోని చర్చ్‌లో క్రైస్తవుల కోతకాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పంటలు సమ ృద్ధిగా పండిన సందర్భంగా దేవునికి క ృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ ప్రాంగణాన్ని పంటలు, పండ్లు, కూరగాయలు, ధాన్యాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా క్రైస్తవులు పెద్ద సంఖ్యలో వీధులలో నుండి క్రొవ్వత్తులతో ర్యాలీగా వచ్చి చర్చిలో భక్తి భావంతో పాల్గొన్నారు. దేవుడు ఇచ్చిన పంటలకు క ృతజ్ఞతలు తెలుపుతూ కుటుంబ సంక్షేమం, గ్రామ అభివ ృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. చర్చ్ ఫాదర్ జోసఫ్ మాట్లాడుతూ కోతకాల పండుగ మనలో క ృతజ్ఞతా భావం, ఐక్యత, సహకారం పెంపొందిస్తుందని తెలిపారు. రైతుల కష్టానికి విలువ ఇవ్వాలని, సమాజంలో ప్రేమ, శాంతి నెలకొనాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలానికి చెందిన చర్చి ఉపదేశి గంగారపు కమలాకర్, క్రైస్తవ సంఘ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తెచ్చిన కానుకలను దేవునికి అర్పించారు.



# షైన్ లో విద్యార్థి స్కిల్స్ ద ఫ్యూచర్ కార్యక్రమము

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** ఖిలా వరంగల్ మండలం శివనగర్ లోని షైన్ హై స్కూల్లో శనివారం ఐ విల్ టీచ్ పై లెసన్ అనే అంశంపై విద్యార్థ - స్కిల్స్ ద ఫ్యూచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వారిలోని నైపుణ్యాన్ని చక్కగా కనబరిచారు. విద్యార్థులస ృజనాత్మకత వర?నతీతం అన్నారు వీక్షకులు. పిల్లలు వివిధ రకాల వేషధారణలతో వీక్షకులకు కనువిందు కలిగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, షైన్ స్కూల్స్ డైరెక్టర్ మూగల రమ విచ్చేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థి యొక్క " ఆల్ రౌండ్ డెవలప్మెంట్" కు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బయ్య మానస , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

**జ్ఞాన మార్గ స్థాపన కోసమే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**

**భగవద్గీతతో మానసిక ప్రశాంతత**

**ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ శాఖ సభ్యులు**

**జమ్మికుంట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ మరియు తనుగుల గ్రామాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు మూడు మతముల గ్రంథములు తెలుగులో రాసి అందులో సారాంశం ఒకటేనని అందరికీ తెలియజేశారు. త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా ప్రతి మతంలో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాలలో చెప్పబడిన ధర్మం ఒకటేనని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతోనే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్నామని కమిటీ అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, కుమారస్వామి, గోపిక ృష?, వంశీక ృష?, రామస్వామి, నరేష్, రవీందర్ రెడ్డి, రాహుల్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, సంతోష్, రమేష్, శ్రీదేవి, జ్యోతి, సరిత, ప్రియాంక, చంద్రమ్మ, రాధిక, సుమలత, పద్మ, దివ్య, సుధా, ఆశ్రిత, అద్వితీయ, నక్షత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# హోరాహోరీగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**హసన్‌పర్తి,డిసెంబర్-21(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో వరంగల్ జిల్లాలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పోటీపడేందుకు అర్హత సాధించారని పేర్కొన్నారు. క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ వారికి అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకొండ శ్రీనివాస్‌కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి ఆకుల సారంగపాణి, ఉపాధ్యక్షులు క ృష?రెడ్డి, సంపత్‌రావు, సలహాదారు బిన్నీ లక్ష్మణ్, జోన్ కబడ్డీ చైర్మన్ అటికం రవీందర్, కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అక్రమ్, రమేష్, రజిత, శంకర్‌తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ దంపతులు



**హనుమకొండ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం సాయంకాలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వేముల శ్రీనివాస్ గారికి ఆలయ ధర్మకర్తలు కటకం రాములు, శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు, వేద పండితులు, వేద విద్యార్థులు వేదస్వస్తి మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్వపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహా దాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ కార్య నిర్వహణాధికారి మరియు సహాయ కమిషనర్ రామల సునీత తెలియజేశారు.

# నాయకత్వ లోపంతో కాంగ్రెస్ ఘోర పరాజయం

**.- అక్కరాజుపల్లిలో కార్యకర్తల నిరసన**

**- గ్రామంలో స్థానిక ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత గ్రామ, మండల కాంగ్రెస్ అధిష్టానానిదే.**

**- మంచినీళ్ల హరిప్రసాద్ సర్పంచ్ టికెట్ ఆశించి పార్టీ మాట కి కట్టుబడి నామినేషన్ విత్డ్రా**

**--ఉపసర్పంచ్ స్థానం కోసం స్వంత పార్టీ వార్డ్ మెంబర్ల ఓటమికి కారణమైనది గ్రామ కాంగ్రెస్ అధిష్టానం**



**తరిగొప్పుల డిసెంబర్ 21 ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలో మొట్టమొదటిగా గెలిచే సర్పంచ్ స్థానం అక్కరాజుపల్లిదే. అటువంటి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయినదిపార్టీకి సంబంధం లేని ఒక సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి స్వార్థ ప్రయోజనాల కోసమే సర్పంచ్, ఉపసర్పంచ్ స్థానాలపై నిర?యాలు తీసుకోవడం వల్ల, గ్రామ కాంగ్రెస్ అధిష్టానం తమ స్వంత లాభాల కోసం పార్టీని బలి చేసింది. ఫలితంగా ఈరోజు అక్కరాజుపల్లిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ లేకుండా పోవడం నిజంగా సిగ్గుచేటు. దీనివల్ల సర్పంచ్‌తో పాటు కీలకమైన వార్డ్ సభ్యుల స్థానాలను కూడా కోల్పోవాల్సి వచ్చింది.ముఖ్యంగా, సంబంధం లేని ఒక వ్యక్తి స్వార్థం కోసమే ఉపసర్పంచ్ స్థానం ఆ కుటుంబానికే ఇవ్వాలనే అజెండాతో, పార్టీలోని బీసీ వార్డ్ సభ్యులను స్వంత పార్టీ నాయకులే ఓడించడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మచ్చగా మిగిలిపోతుంది.ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడిపోతారు అన్న కనీస రాజకీయ అంచనా కూడా లేకుండా నిర?యాలు తీసుకోవడం, వార్డ్ సభ్యులను గెలిపించు కోలేకఫోవడం ఇవి అన్నీ అధిష్టానం పూర్తిగా విఫలమైందనే స్పష్టమైన నిదర్శనాలు.2018 స్థానిక ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 7 వార్డులు గెలిచినప్పటికీ, ఈరోజు గెలిచే అవకాశం ఉన్న 3 బీసీ వార్డ్ సభ్యులను కూడా అధిష్టానం చేతులారా ఓడగొట్టింది. ఈరోజు గ్రామంలో 8 వార్డులలో కేవలం ఒకే ఒక వార్డ్‌ను మాత్రమే కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం, అధిష్టానం చేసిన తప్పులు పార్టీ పతనానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచినట్టు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది.ఇంకా దారుణం ఏమిటంటే, ఒక వార్డ్ సభ్యుడిని నామినేషన్ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వయంగా చెప్పినప్పటికీ, ఆయన విత్‌డ్రా కాకపోవడం, అంతేకాదు గ్రామ అధిష్టానం కూడా ఆయనకే మద్దతు ఇచ్చిన ఆ వార్డ్ లో కూడా ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచాడు ఎంతవరకు సమన్వయం, ఎంతవరకు నైతికత అన్నది వాళ్లకే తెలియాలి.ఈరోజు బీసీ వార్డ్ మెబార్స్ గెలిచినా కనీసం ఉపసర్పంచ్ అన్న కాంగ్రెస్ కి ఉండేది కాంగ్రెస్ పార్టీని మనుగడ లేకుండా ఈ అధిష్టానం, ఈ పరాజయానికి పూర్తి బాధ్యత వహించి వెంటనే రాజీనామ చెయ్యాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు ఇప్పటికి అయిన జిల్లా నాయకులు కలుగచేసుకొని ముందు ఉన్న జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎలక్షన్ లో అయిన విజయం సాధించేందుకు కృషి చెయ్యాలి అని పేర్కొన్నారు

# గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రజలు తరలిరావాలి

**- సర్పంచ్ ఇస్లావత్ పూలమ్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామపంచాయతీలో పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఇస్లావత్ పూలమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఇస్లావత్ పూలమ్మ మాట్లాడుతూ..మాకు ఓట్లేసి ఆశీర్వదించి ఆదిక్యతను ఇచ్చిన గ్రామప్రజలంతా సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించ వలసిందిగా కోరారు.వారి అమూల్యమైన ఆశీర్వచనాలే మాకు కొండంత అండగా నిలుస్తూ ఐదేళ్ళ అభివృద్ధికి బాటలు వేయడానికి తోడ్పడతాయని ఆకాంక్షిస్తూ ఉన్నామని దేవగిరిపట్నం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కోరింది.

# రక్తసంబంధమే రక్తం పంచుకుంది

**-లక్ష్మీపూర్ హత్యోదంతం వెనుక చీకటి నిజాలు-ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):** అతడు కష్టపడే తత్వమున్న వ్యక్తి. తన కుటుంబం బాగుండాలని, పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఏడారి దేశంలో రెక్కలు ముక్కలు చేసుకున్నాడు. కానీ, అదే కుటుంబం తన పాలిట యముడిగా మారుతుందని ఆ అమాయకుడు ఊహించలేకపోయాడు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జరిగిన గాదె అంజయ్య హత్య కేసును

పోలీసులు చెందించారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.?విదేశాల నుంచి వచ్చి.. విభేదాల మధ్య చిక్కుకొని?గాదె అంజయ్య (36) 2017లో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాడు. 2019లో తిరిగి వచ్చిన తర్వాత అతనికి ఒక చేదు నిజం ఎదురైంది. తన తండ్రి లచ్చయ్య (63), తన భార్య శిరీష (32) మధ్య అక్రమ సంబంధం ఉందని తెలుసుకున్న అంజయ్య షాక్‌కు గురయ్యాడు. కన్నతండ్రిని, కట్టుకున్న భార్యను పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు మందలించాడు. కానీ, అంజయ్య మాటలు వారిలో మార్పు తీసుకురాకపోగా, వారి 'సాన్నిహిత్యానికి' అతను ఒక పెద్ద అడ్డుగోడలా కనిపించాడు.కొడుకును అడ్డుతొలగించుకోవాలని తండ్రి, భర్తను వదిలించుకోవాలని భార్య పథకం వేశారు. గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించారు. అంజయ్య ప్రాణానికి 3 లక్షల రూపాయల ధర కట్టారు. పక్కా ప్లాన్ ప్రకారం, ఉప్పరపల్లి కోటేశ్వర్, మహమ్మద్ అబ్రార్ అనే వ్యక్తులు అంజయ్యకు స్నేహితుల్లా దగ్గరయ్యారు. గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం తాగుతూ పూర్తి నమ్మకాన్ని సంపాదించారు.

**?మద్యం మత్తులో.. ఊపిరి తీశారు:?** ఈ నెల 2వ తేదీన అసలైన పథకం అమలైంది. మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపానికి పిలిచారు. అమితంగా మద్యం తాగించి, అతను అపస్మారక స్థితిలోకి వెళ్లగానే కోటేశ్వర్ గొంతు నులిమగా, అబ్రార్ చేతులు పట్టుకున్నాడు. ప్రాణం పోయిందని నిర్ధారించుకున్నాక, రాత్రి చీకటిలో మృతదేహాన్ని %ణ%-8 కెనాల్‌లోకి తోసేశారు. నిందితులు అంతా అయిపోయిందని, తమ రహస్యం శాశ్వతంగా కెనాల్ నీళ్లలో కలిసిపోతుందని భావించారు.?డిసెంబర్ 5న కాలువలో శవం లభ్యమైనప్పుడు అందరూ అది ప్రమాదవశాత్తు జరిగిన మరణమని నమ్మారు. కానీ, రామడుగు పోలీసుల నిశిత పరిశీలనలో కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. లచ్చయ్య, శిరీషల ప్రవర్తనలో మార్పును గమనించిన పోలీసులు వారిని తమదైన శైలిలో విచారించడంతో అసలు నిజం బయటపడింది.


# ధర్మారంలో ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



**ధర్మారం డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని గుంత భాస్కర్ పిరమిడ్ ప్రాంగణంలో ఆదివారం రోజున అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21ని పురస్కరించుకొని పిరమిడ్ స్పిరిచువాల్ సొసైటీస్ మూవ్మెంట్ (పి ఎస్ ఎస్ ఎం) మాస్టర్ గాగిరెడ్డి డిలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ధ్యానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్,అభ్యాసకులు ఎలగందుల అశోక్,మామిడిశెట్టి శ్రీనివాస్, తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉమాశంకర్,దేవి రాయలింగు, గౌడ శేఖర్, ఈగం ప్రసాద్, బీరెల్లి రాము, అమరపల్లి మల్లేశం, చిన్నబోయిన ప్రసాద్, తాళ్ల పెల్లి ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 711కేసులు పరిష్కారం

**వేములవాడ, డిసెంబర్, 21:ప్రజాజ్యోతి:** వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం లో 711కేసులు పరిష్కారం అయినాయి సెప్టెంబర్ 15నుండి డిసెంబర్ 21వరకు నిర్వహించిన లోక్ అదాలత్ నందు 707క్రిమినల్ కేసులునుపరిష్కరించారు.17.43లక్షలు ం ా ప ా య ం ల ం జ రి వ ా న ా విందించారు.4సివిల్ కేసులు 5.56 లక్షలు రూపాయలు జరిమానా విధించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి,513డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు 11లక్షలు జరిమానావిధించారు.



IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF F.C. AT VEMULAWADA

LOK ADALATH FROM: 15.09.2025 TO 21.12.2025.

CRIMINAL SIDE

| Sl.No. | Nature of Case | No. of cases | Amount Rs. |
|---|---|---|---|
| 1. | CC – L.A. | 78 | – |
| 2. | CC – Admission | 115 | 6,42,800=00 |
| 3. | STC – DRUNK & DRIVE | 513 | 11,00,500=00 |
| 4. | DVC – L.A. | 1 | – |
| | TOTAL: | 707 | 17,43,300=00 |

CIVIL SIDE

| Sl.No. | Nature of Case | No. of cases | Amount Rs. |
|---|---|---|---|
| 1. | OS – TITLE | 1 | – |
| 2. | EP – L.A. | 3 | 5,66,040=00 |
| | TOTAL: | [illegible] | [illegible] |

# జమ్మికుంట లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట,డిసెంబర్21 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని ప్రశంసించారు. ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

